స్వీట్లు పంచుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

మెడికల్ కళాశాల ఏర్పాటులో పెద్ది పాత్ర మరువలేనిది

నర్సంపేట, ఆగస్టు 3: నర్సంపేటలో మెడికల్ కళాశాల ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాత్ర మరువ లేనిదని బీఆర్ఎస్వీ డివిజన్ అధ్యక్షుడు సదిరం వినయ్ అన్నారు. త్వరలో మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారం భం కానున్న నేపథ్యంలో వారం రోజులపాటు ఉత్సవాల నిర్వహణకు పెద్ది పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని కాకతీయ కళాతోరణం వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్వహణకు జీవో జారీ కావడంతో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో దేవోజు హేమంత్, బాలకృష్ణ, సిద్దూ, రవీందర్, నరేశ్, ప్రశాంత్, యశ్వంత్, బాలకృష్ణ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం ప్రారంభం

ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, ఆగస్టు 3: తిమ్మరాయిన్‌పహాడ్‌లో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఫాదర్ ఏటుకూరి రఫాయేల్ సంజీవని ట్రస్ట్ ఆధ్వర్యంలో 45 పేద దళిత కుటుంబాల అభివృద్ధి కోసం రూ. 25 లక్షలతో పాకాల వాగు నుంచి మాసూరు గుట్ట వరకు రెండు కిలోమీటర్ల మేర పైపులైన్ వేసి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. తిమ్మరాయిన్‌పహాడ్ క్రాస్ నుంచి పాపయ్యపేట వరకు 21 మీటర్ల విస్తీర్ణంతో త్వరలోనే రహదారి నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు తక్కళ్లపల్లి రవీందర్, పాలాయి శ్రీనివాస్, మొగిలి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, భూక్యా గోపాల్‌నాయక్, సిద్దన రమేశ్, ఏటుకూరి జ యరాజ్, కేతిడి వీరారెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

కొనసాగుతున్న వారోత్సవాలు

నర్సంపేటరూరల్: మాట్లాడుతున్న సీడీపీవో మధురిమ

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట/నెక్కొండ/కరీమాబాద్, ఆగస్టు 3: తల్లిపాలు అమృతంతో సమానమని సీడీపీవో మధురిమ, ఏసీడీపీవో హేమలత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భిణులు, చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని, పుట్టిన ప్రతి బిడ్డకూ ముర్రుపాలను విధిగా తాగించాలన్నారు. చెన్నారావుపేట మండలం లింగాపురంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు ఆరు నెలలపాటు తప్పకుండా తల్లిపాలు అందించాలన్నారు. నెక్కొండ మండలం పనికర గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత హాజరై అవగాహన కల్పించారు. అలాగే, కరీమాబాద్‌లోని పలుచోట్ల సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్ల రవి హాజరై మాట్లాడుతూ తల్లిపాలలో బిడ్డకు కావాల్సిన పోషకాలు ఉంటాయన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కాశీబుగ్గ, ఆగస్టు 3: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల అన్నారు. శనివారం లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, కార్మికులు, వినియోగదారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆమె సీజనల్ వ్యాధులపై సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కంకాల మల్లేశ్వర్, గ్రేడ్-2 కార్యదర్శి శ్రీరామోజు రాము, అసిస్టెంట్ కార్యదర్శి రాజేందర్, అనిల్, సూపర్‌వైజర్లు మురళీయాదవ్, శ్రీను నాయక్, చక్రబహదూర్ రాయ్, సలీం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

HOUSE FOR SALE

★HNK భీమారం మధురనగర్ Road No.3, 160 చ.గలు, W/F, 2 BHK, ఎల్లమ్మ కాలనీ Single Bed Room, 1st Floor 2 BHK. శ్రీ మంజునాథ డెవలపర్స్, సెల్: 9182693193.
NTW-000

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బాలికల సమగ్రాభివృద్ధికి 'స్నేహ'

- కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రోత్సాహం
- పైలట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపిక
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కార్యక్రమ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఆగస్టు 3: కౌమార దశలో ఉన్న బాలికల సమగ్రాభివృద్ధికి సేఫ్టీ న్యూట్రిషన్ ఎన్‌పర్మెంట్ హెల్త్ ఆఫ్ అడోలోసెన్స్(స్నేహ) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె సంబంధిత అధికారులతో సమీక్షించారు. యునిసెఫ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని కలెక్టర్ అన్నారు. జిల్లావ్యాప్తంగా కౌమార దశలో ఉన్న బాలికల ప్రతిభను ప్రోత్సహించడంతోపాటు వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేసేందుకు కలెక్టర్ చైర్మన్‌గా, డీఆర్డీవో కన్వీనర్‌గా, 15 మందితో కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల నుంచి జూనియర్ కళాశాల స్థాయిలో ఉన్నత చదువుల్లో రాణించేలా ప్రోత్సహించేందుకు జిల్లా, మండల స్థాయిలో అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అనంతరం యునిసెఫ్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, యూనిసెఫ్ చీఫ్ కోఆర్డినేటర్ మురళి పాల్గొన్నారు. అలాగే, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌తో జరిగిన సమీక్షలో కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'హామీలను వెంటనే అమలు చేయాలి'

చెన్నారావుపేట, ఆగస్టు 3: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకుడు శివరాత్రి కుమారస్వామి డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చాలని, ఉపాధిహామీ కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అందె లక్ష్మీనారాయణ, ఎలకంటి కుమారస్వామి, నర్సింహారావు, వీరస్వామి, రాజు, శివకోటి పాల్గొన్నారు.

'రైతులు ఇస్తేనే భూములు తీసుకోవాలి'

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ/సంగెం, ఆగస్టు 3: గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తేనే తీసుకోవాలని, బలవంతంగా లాక్కోవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కోనాయిమాకుల రైతు వేదికలో శనివారం 28 మంది లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి, 49 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే భూములకు మార్కెట్ ధర చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కొమురారెడ్డి, రాజ్‌కుమార్, సౌజన్య, కొమురారెడ్డి, సంతోష్, ప్రవీణ్, రమేశ్, నాగరాజు పాల్గొన్నారు. తర్వాత ఎమ్మెల్యే జాన్‌పాక దర్గాలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే సంగెం, ఖిలావరంగల్ మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి 35, సీఎంఆర్ఎఫ్ 51 మంది లబ్ధిదారులకు సంగెం రైతు వేదికలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో కాసర్ల రవీందర్, మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి, కాపులకనపర్తి సొసైటీ చైర్మన్ సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి సమీపంలో ఏర్పడిన గుంతలు

ప్రమాదాలకు నిలయంగా గుంతలు

ఖిలావరంగల్, ఆగస్టు 3: రోడ్లపై ఏర్పడిన గుంతలు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. ఆర్‌అండ్‌బీ, జీడబ్ల్యూఎంసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డుపై గుంతలు పడ్డాయి. అధికారులు పూడ్చకపోవడతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఖమ్మం వైపు నుంచి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే అధికారులు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

టీజీపీఎస్సీ ఫలితాల్లో మెరిసిన జిల్లా యువకులు

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఫలితాల్లో జిల్లా యువకులు సత్తా చాటారు. నర్సంపేట మండలం గురిజాలకు చెందిన చిందం మనోహర్-ఉమ దంపతుల పెద్ద కుమారుడు చిందం వంశీ సివిల్ ఇంజినీర్ (ఏఈ మిషన్ భగీరథ)గా ఎంపికయ్యాడు. అలాగే, చెన్నారవుపేట మండలకేంద్రానికి చెందిన కట్టోజు సాయి తేజ, ఉప్పుల రంజిత్, కోరె అజయ్ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సాయితేజకు ఆర్‌ఆండ్‌బీలో ఏఈఈగా, రంజిత్, అజయ్ పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను శనివారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

గురిజాలలో ఏఈ ఉద్యోగం సాధించిన వంశీకి స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

కట్టోజు సాయితేజ, ఉప్పుల రంజిత్, కోరె అజయ్

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

రాయపర్తి, ఆగస్టు 3: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె రూ. 1.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కాట్రపల్లి, రాయపర్తి, గట్టికల్, సన్నూరులో సీసీరోడ్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ మాడిశెట్టి శ్రీప్రియా, ఏఈ మురళీకృష్ణ, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు

కాశీబుగ్గ, ఆగస్టు 3: హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివారం వరంగల్ ఎంహెచ్‌నగర్, పద్మనగర్‌లో అక్రమ నిర్మాణాలను తొలగించారు. బల్లియా సిటీ ప్లానర్ శైలజ సారథ్యంలో కోట చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతాల్లో 8 నిర్మాణలతోపాటు ప్రహరీ తొలగించారు.

మొగిలిచర్ల బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సస్పెన్షన్

గీసుగొండ, ఆగస్టు 3: వరంగల్ మొగిలిచర్ల బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సున్నం శ్వేతను శనివారం సస్పెండ్ చేస్తూ వరంగల్ సౌత్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ తెలిపారు. గ్రామంలో ఆమెపై పలు ఫిర్యాదులు రావడంలో ఈ నిర్ణయం తీసుకున్నామని, విచారణ పూర్తయ్యే వరకూ ఆమె వద్ద ఎవరూ డిపాజిట్లు చేయొద్దని సూచించారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి: డీసీవో

చెన్నారావుపేట, ఆగస్టు 3: వర్షాకాలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాని డీసీవో సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఆయన సహకార సంఘం ఎరువుల గోదాములను పరిశీలించారు. మండలంలోని రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో రవికి పలు సూచనలు చేశారు. కార్యాలయ ఆవరణలో సుమారు 500 మొక్కలు నాటి సంరంక్షించాలన్నారు.

కుమారుడితో కలిసి వివాహిత అదృశ్యం

ఖిలావరంగల్, ఆగస్టు 3: కుమారుడితో కలిసి వివాహిత అదృశ్యమైనట్లు సీఐ మల్లయ్య తెలిపారు. కరీమాబాద్ కోయవాడకు చెందిన హరిత(24) వివాహం పెద్దపెండ్యాలకు చెందిన వ్యక్తితో జరిగింది. కొన్నాళ్ల తర్వాత ఆమె శివనగర్‌కు చెందిన రాకేశ్‌తో వెళ్లిపోయి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉంటున్నది. ఈ క్రమంలో ధర్మసాగర్ పోలీసులు హరితను తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి భర్తకు అప్పగించారు. ఈ నేపథ్యంలో తల్లిగారి ఇంటికి వచ్చిన ఆమె ఈ నెల 2న తన కుమారుడితో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. హరిత సోదరుడు తోట నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

స్వచ్ఛదనం-పచ్చదనంపై మేయర్ సుధారాణి అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఆగస్టు 3 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని కార్పొరేటర్లు, అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఐదురోజుల కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, హార్టికల్చర్ ఆఫీసర్ రమేశ్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, ప్రసన్నరాణి, పన్నుల అధికారి శ్రీనివాస్, మెప్మా టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన స్కూల్ బస్ డ్రైవర్లు

గుంతలను పూడుస్తున్న డ్రైవర్లు

చెన్నారావుపేట, ఆగస్టు 3: మండల కేంద్రంలో నర్సంపేట-నెక్కొండ రహదారిపై ఏర్పడిన గుంతలను స్కూల్ బస్ డ్రైవర్లు శనివారం పూడ్చివేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై మండలకేంద్రంలో రెండుచోట్ల ఉన్న గుంతలతో వాహనదారులు తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రైవర్లు ముందుకొచ్చి మట్టితో గుంతలను పూ డ్చారు. కార్యక్రమంలో లక్క రాజు, టేకుల స్వామి, మంచాల రాఘవులు, అజయ్, అని ల్, రమేశ్, ప్రశాంత్, యాకూబ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

గీసుగొండ, ఆగస్టు 3: వరంగల్ 15, 16వ డివిజన్‌లోని కీర్తినగర్ కాలనీ, మొగిలిచెర్లలో ఇటీవల మృతి చెందిన వీరలక్ష్మి, రమణయ్య కుటుంబాలను శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మొగిలిచెర్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మేరుగు రవీందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చల్లా వెంట కార్పొరేటర్ ఆకుల మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, నాయకులు సుంకరి శివకుమార్, రాజయ్య, రాజు, ఉజ్వల్ ఉన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'ను జయప్రదం చేయాలి

జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా ఈ నెల 5 నుంచి ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సురేశ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం, గ్రామాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. అలాగే, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జోనా అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైస్‌చైర్పర్సన్ ఆంగోత్ అరుణ మాట్లాడుతూ అన్ని వార్డులను శుభ్రంగా ఉంచాలని అధికారులు, కౌన్సిలర్లకు సూచించారు. చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బాలాజీ అధికారులకు సూచనలు చేశారు. సంగెం రైతు వేదికలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విధివిధానాలను మండల ప్రత్యేకాధికారి వేదవతి కార్యదర్శులు, ప్రాధానోపాధ్యాయులకు వివరించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని వరంగల్ 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష కోరారు. ఆమె స్పెషల్ టీవో ఆఫీసర్ గౌతమి, కుమార్, ఆర్పీలు, జవాన్లతో సమావేశమయ్యారు. ఐదు రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కార్పొరేటర్ పల్లం పద్మ కోరారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్‌తోటలో ఆమె పలు శాఖల సిబ్బందితో సమావేశమయ్యారు. అంతేకాకుండా వరంగల్ 36వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ పాల్గొని పలు సూచనలు చేశారు. గీసుగొండ ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సురేశ్ అధికారులతో సమావేశమయ్యారు. ఖానాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి కార్యదర్శులు, గ్రామ స్పెషలాఫీసర్లకు సూచనలు చేశారు. పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన సమీక్షించారు. మండల నోడల్ అధికారి లింగారెడ్డి పాల్గొన్నారు.

వర్ధన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

శివనగర్‌లో కుక్కల పట్టివేత

ఖిలావరంగల్, ఆగస్టు 3: వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో జీడబ్ల్యూఎంసీ సిబ్బంది శనివారం కుక్కలను పట్టారు. డివిజన్‌లో కుక్కలు అధిక సంఖ్యలో స్వైరవిహారం చేస్తున్నాయని, పిల్లలు, వాహనాల వెంట పడుతున్నాయని ఇటీవల స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సిబ్బంది వీధికుక్కలను పట్టుకెళ్లారు.

5లోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

సంగెం, ఆగస్టు 3: రైతులు ఈ నెల ఐదో తేదీలోగా రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో చట్ల యాకయ్య సూచించారు. దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు అందజేయాలని సూచించారు.

లబ్ధిదారులకు శిక్షణ

నెక్కొండ, ఆగస్టు 3: మండలకేంద్రంలో భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళాశక్తి పథకంలో భాగంగా గేదెలు పొందిన లబ్ధిదారులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఏపీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణలో డీపీఎం దయాకర్, పశువైద్యాధికారి మమత లబ్ధిదారులకు రుణాలు పొందడం, గేదెల కొనుగోలు, పోషణ, పశుగ్రాసం తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీఎస్ రవీందర్, వీవోఏలు ఏకాంబ్రం, వెంకటరమణ, దివ్య మధుకర్, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిళ పై అట్రాసిటీ కేసు నమోదు

గిర్మాజీపేట, ఆగస్టు 3: కులం పేరుతో దూషించిన మహిళపై శనివారం ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ అట్రాసిటీ కేసు నమోదైంది. సీఐ మచ్చ శివకుమార్ కథనం ప్రకారం.. దేశాయిపేటకు చెందిన అంజనీదేవి వద్దకు కాశీబుగ్గకు చెందిన బొచ్చు ఎలీషా వెళ్లింది. ఈ క్రమంలో తన వద్దకు ఎందుకు వచ్చావని అంజనీదేవి కులం పేరుతో దూషించింది. ఎలీసా ఫిర్యాదు మేరకు అంజనీదేవిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నెక్కొండ, ఆగస్టు 3: నెక్కొండ పీహెచ్‌సీ వైద్యాధికారి సుమన్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్లవాడ, గొట్లకొండ బడి తండాలో కూలీలకు శనివారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రోగాలు దరిచేరకుండా ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఊకల్ రైతు సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

రమేశ్, జనార్దన్‌రెడ్డి

గీసుగొండ, ఆగస్టు 3: ఊకల్ రైతు సహకార సంఘం నూతన చైర్మన్‌గా బొమ్మల రమేశ్, వైస్ చైర్మన్‌గా మున్నంగి జనార్దన్‌రెడ్డిని పది మంది డైరెక్టర్లు ఏకగ్